సంతోషం

ఐలీన్ స్పైనెల్లీ

మెత్తని బూట్లతో

సేవికలో సంతోషం

పొంగిపొర్లు,

మంచి వార్తతో విలేఖరికి

ఆనందం దొర్లు.

తోటమాలికి సంతోషం ప్రతి మొలక,

ఫైర్‌మాన్‌కి సంతోషం మంటలు ఆర్పాక.

ప్రతి ప్రాసకి సంతోషిస్తుంది కవయిత్రి.

పిల్లలకు సంతోషం కథల రాత్రి.



చిత్రకారునికి సంతోషాన్నిస్తాయి రంగులు,



విదూషకురాలికి చాలు మెరిసే హంగులు.

రోగికి తగ్గితే సంతోషిస్తుంది
డాక్టరు మది,



యాత్రికులకు చాలు వెచ్చని విడిది.

నాట్యగత్తెకు సంతోషం
ఊపునిచ్చే డప్పు లయ,



పళ్లాలు నాకేస్తే,
అదే సంతోషమయా.

బట్టలు కుట్టే వ్యక్తికి సంతోషం కుట్టు యంత్రం,

రాణికి సంతోషం టీ తాగే సాయంత్రం.

తేనెనిచ్చినందుకు తేనెటీగలకు కృతజ్ఞతలు,

ఓటేసిన మహాశయులకు
వేలవేల దండాలు,

నావికుడికి చాలు పడవ అందాలు.

జిగురూ, మెరుపు పొడి ఉంటే
కళాకారుడు నవ్వు,

మరి నాకు?

అందరిలోకి మిన్నవి...

చాలు నాకు నువ్వు!